శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కామాక్షితాయి అన్నదాన పథకానికి లక్ష విరాళం



**బుచ్చి జూన్ 3 ప్రభాతవార్త :** పవిత్రపు ణ్య క్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో అన్నదానానికి రేబాల గ్రామానికి చెందిన లేబూరు వెంకటరామిరెడ్డి ,కోటేశ్వరమ్మ లక్ష రూపా యాలు విరాళం అం దజేశారు.ఈ సందర్భంగా దేవస్థాన సహాయ కమీషనర్,కార్యనిర్వా హణాధికారి విరుపార్ఝుల గిరికృష్ణ దాతలకు శ్రీవార్ల దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం స్వామి అమ్మవార్ల శేష వస్త్రం,కుంకుమ తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఆలయ సిబ్బంది ఉన్నారు.

## పెంచలస్వామి సన్నిధిలో వెంకటగిరి టిడిపి అభ్యర్ధి కురుగొండ్ల



**పెంచలకోన(రాపూరు), జూన్ 3ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారిని సోమవారం వెంకటగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి,మాజీ ఏమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ దర్శించుకున్నారు. కోనకు వచ్చినకురు గోండ్ల ముందుగా శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామిని, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారిని,శ్రీ అంజనేయ స్వామి వారినిదర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు ఆయనకు వేదమంత్రాలతో అశీర్వఛనాలు ఆందజేసి,స్వామి వారి తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు. నేడు కౌంటింగ్ నేపథ్యంలో ఆయన రాష్టంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు భాధ్యతలు స్వీకరించాలనిపూజలు నిర్వహించనట్లు స్ధానిక నేతలు తెలిపారు. ఈయన వెంట పెంచలకోన దేవస్ధానం మాజీ ఛైర్మన్ చెన్నుతిరిపాల్ రెడ్డి, మాజీ సభ్యుడు పీర్ల సోమయ్య, నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, బోమ్మిరెడ్డి రవీంధ్రా రెడ్డి తదితరులున్నారు.

## ఏజెంట్లతో నెల్లూరుకు తరలివెళ్లిన టిడిపి అభ్యర్ధి కావ్య



కావలి, జూన్ 3 ప్రభాతవార్త ఏజెంట్లతో కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి సోమవారం సాయంత్రం టెంపోలు, కార్లలో నెల్లూరుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కావలి ముసునూరులోని కావ్య కార్యాలయం టిడిపి నేతలతో, అభిమానులతో కిక్కిరిసిపోయింది. పెల్లుబికిన ఉత్సా హంతో కావ్యని టిడిపి నేతలు, అభిమానులు చుట్టుముట్టి అభినందలతో ముంచెత్తారు. భారీ మెజార్టీతో కావలిలో అడుగుపెట్టాలని కేరింతలు కొట్టారు.

## ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

**ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం**
**నేటి ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రారంభం**
**ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఈవీఎం ఓట్ల లెక్కింపుకు 14టేబుళ్లు ఏర్పాటు**
**రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడి**
**కౌంటింగ్ కేంద్రానికి చేరిన పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌లు**
**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరినారాయణన్**



**నెల్లూరు అర్బన్,జూన్3,ప్రభాతవార్త** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరినారాయణన్తెలిపారు.సోమవారం సాయంత్రం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములు,కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్‌తో కలిసి కలెక్టర్ పరిశీఇంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునుకనుపర్తిపాడులోని ప్రియదర్శిని కాలేజీలో మంగళవారం ఉదయం8గంటలకు ప్రారంభిస్తామన్నారు.జిల్లాలోని 8అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి ఈవీఎం ఓట్ల లెక్కింపునకు 14టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు.జిల్లా వ్యాప్తంగా 8అసెంబ్లీ నియోజకవర్గాలకు కలిపి 7,63,894పురుషులు ఓట్లు,7,84,219 మహిళల ఓట్లు,ఇతరుల ఓట్లు 70మొత్తం 15,48,183ఓట్లు పోలయ్యాయని కలెక్టర్ వెల్లడించారు.కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ఫలితాలు 20రౌండ్లలో,కావలిఫలితాలు 23రౌండ్లు,ఆత్మకూరు ఫలితాలు 20రౌండ్లు,కోవూరు ఫలితాలు 24రౌండ్లు,నెల్లూరు సిటీ ఫలితాలు 21రౌండ్లు,ఉదయగిరి ఫలితాలు 24రౌండ్లు,సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఫలితాలు 21రౌండ్లలో వెల్లడికానున్నట్లు చెప్పారు.కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 2టేబుళ్లు ఏర్పాటు చేయగా 3రౌండ్లలో ఫలితాలు వెల్లడికానున్నట్లు చెప్పారు.అలాగే కావలి 2రెండు టేబుళ్లు 4రౌండ్లు,ఆత్మకూరుకు రెండు టేబుళ్లు 4రౌండ్లు, నెల్లూరు సిటీకి 2టేబుళ్లు,4రౌండ్లు,నెల్లూరు రూరల్‌కు 6టేబుళ్లు,2రౌండ్లు,ఉదయగిరికి 2రౌండ్లు,పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు వెల్లడికానున్నట్లు కలెక్టర్ చెప్పారు.కౌంటింగ్ అబ్జర్వర్లు కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 144సెక్షన్ అమల్లో ఉందని ఎస్పీ పేర్కొన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా కౌంటింగ్ పూర్తి చేసేందుకు కౌంటింగ్ కేంద్రం మూడంచెల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**కౌంటింగ్ కేంద్రానికి చేరిన బ్యాలెట్ బాక్స్‌లు.........** జిల్లాలోని 8అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను నెల్లూరు కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలోని స్ట్రాంగ్ రూములకు చేర్చారు.ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో భారీ బందోబస్తు నడుమ ఈ బాక్స్‌లను ప్రియదర్శిని కళాశాలలోని స్ట్రాంగ్ రూములకు చేర్చి భద్రపరిచారు.అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్‌కు సంబంధించి కలెక్టరేట్లో భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కూడా డిఆర్ఓ లవన్న సమక్షంలో ప్రియదర్శిని కళాశాలలోని స్ట్రాంగ్ రూమునకు చేర్చి భద్రపరిచారు.బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ఈ పోస్టల్ బ్యాలెట్‌లో ఓట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.









## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జూన్ 3 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పా ర్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆల య ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బ రామ య్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్ర దాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి పల్లకి సేవ కార్య క్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆలయ చై ర్మన్ బండ్లసురేష్, సంధ్యదంపతులు వ్యవహ రించారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పి. మోహన్, హనుమారెడ్డితో పాటు నాగరాజు, వంశీ, ఉన్నారు.

## ఈసీఐ మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ విధులు నిర్వహించాలి



**ఆలస్యం కాకుండా రౌండ్లవారీగా ఫలితాలను ప్రకటించాలి**
**ఓట్ల లెక్కింపుకు ముందు కౌంటింగ్ ఏజెంట్లకు అవగాహన కల్పించండి**
**కౌంటింగ్ అబ్జర్వర్ నితిన్‌సింగ్ బదారియా**

**నెల్లూరు అర్బన్,జూన్3,ప్రభాతవార్త** 2024సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలని కోవూరు,ఉదయ గిరి, నెల్లూరు సిటీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పరిశీలకులు నితిన్‌సింగ్ బదారియా పేర్కొన్నారు.సోమవారం ఉదయం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కోవూరు,నెల్లూరు సిటీ,ఉదయగిరి రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కౌంటింగ్ అబ్జర్వర్ నితిన్‌సింగ్ బదారియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి కారణాలు లేకుండా ఓట్ల లెక్కింపు ఆలస్యం కాకూడదని,ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను తప్పకుండా పాటిస్తూ లెక్కింపు విధులు నిర్వహించాలని సూచించారు.మైక్రో అబ్జర్వర్లు,కౌంటింగ్ సూపర్‌వైజర్లు,కౌంటింగ్ అసిస్టెంట్లు,రౌండ్లవారీగా ఫలితాలు ప్రకటించేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఒక ఫార్మాట్‌లో రౌండ్లవారీగా ఫలితాలు నమోదు చేసి ప్రతి రౌండుకు అబ్జర్వర్ ఆమోదం పొందిన తర్వాతే ఎన్నికల సంఘానికి ఫలితాలు పంపాలని ఆర్వోలకు సూచించారు. కౌంటింగ్ సమయంలో ఏజెంట్ల సందేహాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి ఎం.హరినారాయణన్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో 13ఎ,బ్యాలెట్ పేపర్ స్క్రూటీనీలో ఈసీఐ నిబంధనలు పాటిస్తూ లెక్కింపు చేపట్టాలన్నారు.ఈవీఎంల లెక్కింపు సమయంలో కౌంటింగ్ ఏజెంట్ల సందేహాలను లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలన్నారు.కౌంటింగ్ సిబ్బంది అందరూ జాగ్రత్తగా కౌంటింగ్ విధులు నిర్వహించి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో నెల్లూరు సిటీ,కోవూరు,ఉదయగిరి రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్,సేదు మాధవన్,ప్రేమ్‌కుమార్,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కౌంటింగు పట్ల అప్రమత్తంగా ఉండండి: ఇంటూరి

**కందుకూరు జూన్ 2,ప్రభాతవార్త** ఈ నెల 4వ తేదీన జరుగు ఎన్నికల కౌంటింగు పట్ల అప్రమత్తంగా ఉండాలని కందుకూరు ఎమ్మెల్యే తెదేపా కూటమి అభ్యర్ధి ఇంటూరి నాగేశ్వరరావు ఏజెంట్లుకు సూ చించారు.ఆదివారం కందుకూరు టీడీపీ కార్యాలయంలో కౌంటింగు ఏజెంట్లకు శిక్షణా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్‌లవారీగా ఈవీఎం నెంబర్లను, అలాగే పోలైన ఓట్లను తప్పకుండా సరిచూసుకోవాలన్నారు. టెక్నికల్‌గా ఎలాంటి అనుమానం వచ్చిన చీఫ్ ఎజెంట్‌లేదా లీగల్ సెల్‌ను సంప్రదించాలన్నారు.వైసీపీ ఏజెంట్లు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దొన్నారు.కౌంటింగు ప్రక్రియ ముగిసే వరకు హాలులో ఉండాల న్నారు.ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్లు శ్రీధర్ నాయుడు, బెజవాడ కృష్ణయ్య, చిడిపోతు హరికృష్ణలు ఏజంట్లుకు అవగాహన కల్పించారు.తెదేపా మండల పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాదాల లక్ష్మినరసింహం, జనిగర్ల నాగరాజు,నార్నె రోశయ్య, సీనియ ర్నేతలు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, బద్ది పూడి శిఖామణి,ముచ్చు శ్రీనివాసులు, ముచ్చు ఓంకారయ్య తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో నేడే ఎన్నికల కౌంటింగ్

**నెల్లూరు అర్బన్,జూన్3,ప్రభాతవార్త** ప్రియదర్శిని కళాశాలలో నేడు ఓట్ల లెక్కింపు జరుగుతుందని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ తెలిపారు. సోమవారం ఆయన ప్రియదర్శిని కాలేజీలో కౌంటింగ్ ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్స్ ఓపెన్ చేసిన అనంతరం కౌంటింగ్ ప్రారంభం అవుతుంది.ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభం అవుతుందన్నారు.ఉదయగిరి 8:30గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు.ఓట్ల లెక్కింపు కోసం 1110మంది,వీరితోకలిపి పోలీస్,హెల్పర్లు,ఇతర ప్రభుత్వ ఉద్యోగులు మొత్తం సుమారు మూడువేల మంది సిబ్బందిని కౌంటింగ్ ప్రక్రియను వినియోగిస్తున్నామన్నారు.కౌంటింగ్ 17హాల్లో జరుగుతుందని,ఒక్కో హాల్లో 14టేబుల్స్ ఉంటాయని ఆయన తెలిపారు.కౌంటింగ్ సిబ్బందికి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మోడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు.కౌంటింగ్ కోసం వచ్చే వారందరి కోసం కళాశాల ఆవరణలో త్రాగునీరు, అల్పా హారం,భోజనం ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.కౌంటింగ్ కోసం వచ్చే ఏజెంట్లు,సిబ్బంది అందరికీ జిల్లా పరిషత్ హైస్కూల్లో పార్కింగ్ ఏర్పాటు చేశామని,అభ్యర్ధులు,వారి ఏజెంట్లు కళాశాలకు 100మీటర్ల దూరం వరకు వారి వాహానాలను అనుమతిస్తామని చెప్పారు.అభ్యర్ధులు,వారి ఏజెంట్ ఫోన్లను పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ గది వరకు,మీడియా వారి ఫోన్లను మీడియా సెంటర్ వరకు అనుమతిస్తారని,కౌంటింగ్ ఏజెంట్ల కోసం కళాశాల గేటు బయట ఏర్పాటు చేసిన డిపాజిట్ కేంద్రంఒల వారి ఫోన్లు భద్రపరుచుకోవాలన్నారు.4వ తేదీ డ్రైడేగా ప్రకటించామన్నారు.కౌంటింగ్‌లో ఏమైనా సమస్యలు ఎదురైతే ఆర్వో దృష్టికి తీసుకురావాలన్నారు.జిల్లా ఎస్పీ నేతృత్వంలో పోలీస్ యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉందని,బందోబస్తు,ఏర్పాటు చేశామని తెలిపారు.ఎన్నికల సంఘం విధివిధానా లు,నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని ఆయన చెప్పారు.


















## జవహర్ భారతి ఎన్‌సిసి విభాగానికి ప్రత్యేక గుర్తింపు



**కావలి రూరల్, జూన్ 3 ప్రభాతవార్త :** 24(ఎ)బిఎన్ నెల్లూరులో నిర్వహించిన ఎన్‌సిసి పరీక్షలలో కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఎన్‌సిసి 'సి' సర్టిఫికేట్‌కై నిర్వహించిన పరీక్షలలో 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో ఎన్‌సిసి యూనిట్స్ వున్న సి సర్టిఫికేట్స్ పరీక్షకు హాజరుకాగా కేవలం జవహర్ భారతి ఎన్‌సిసి క్యాండిడేట్స్(సీనియర్ అండ్ ఆఫీసర్స్) సి.హెచ్.సుకుమార్, థర్డ్ బివిఏసి(ఆక్వా కల్చర్) మాత్రమే ఏ గ్రేడ్ సాధించడం విశేషం. అదే విధంగా బి సర్టిఫికేట్‌కై నిర్వహించిన పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జవహర్ భారతి కళాశాలలో సోమవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. జవహర్ భారతిలోని ఎన్‌సిసి విభాగానికి వున్న ప్రత్యేక గుర్తింపును ఈ విద్యార్థులు కొనసాగించడం అభినందనీయమని తెలిపారు. అలాగే జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యంనాయుడు, ఎఎన్‌వో లెఫ్టినెంట్ జె.ఇ.కిరణ్‌కుమార్, ఎన్‌సిసి క్యాండిడేట్స్ పాల్గొన్నారు.

## నాదెండ్లకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన అళహరి సుధాకర్



**కావలి రూరల్, జూన్ 3 ప్రభాతవార్త :** జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి జనసేన పార్టీ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. తెనాలిలోని ఆయన కార్యాలయంలో నాదెండ్ల మనోహర్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నాదెండ్ల మనోహర్ జెఎస్‌పి, టిడిపి, బిజెపి ఉమ్మడి తెనాలి జనసేన ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో 3వ సారి విజయం సాధించబోతున్నారని తెలిపారు. తెనాలిలో అభివృద్ధి జరిగిందంటే మనోహర్ ఎమ్మెల్యేగా వున్నప్పుడే కానీ ఆ తర్వాత ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యేగా గెలవబోవడం తెనాలి ప్రజలు చేసుకోబోతున్న అదృష్టమని తెలిపారు. మనోహర్ రాబోయే ఎన్డీఏ ప్రభుత్వంలో మంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటారని తెలిపారు. తెనాలి ఎమ్మెల్యేగా గెలిచి పవన్‌కళ్యాణ్‌కు కానుకగా ఇవ్వబోతున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## అత్యాధునిక వసతులతో వన్ ఓల్డ్ వెంచర్



**నెల్లూరు, జూన్ 3, ప్రభాతవార్త – వైద్యం :** రాష్ట్రంలోనే అతిపెద్ద రియల్ ఎస్టేట్ సంస్థ అయిన గ్రీన్ హోమ్స్ ఫార్మ్స్ అండ్ రిసార్ట్స్ ఆధ్వర్యంలో నగర వాసుల కోసం బూరాన్ పూర్‌లో 67 ఎకరాల్లో వన్ వరల్డ్ వెంచర్‌ను అత్యాధునిక వసతులతో అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు ఆ సంస్థ మార్కెటింగ్ డైరెక్టర్ వెంపులూరు భాస్కర్ గౌడ్ తెలియజేసారు. నెల్లూరు బూరాన్ పూర్ గ్రీన్ హోమ్స్ వెంచర్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ తమ సంస్థ 25 సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ రంగంలో అత్యున్నత ప్రమాణాలతో అగ్రస్థానంలో ఉందన్నారు. హైదరాబాద్, బెంగళూరులలో విల్లాస్‌తో పాటు పెద్ద వెంచర్లను వేసి, ప్రస్తుతం నెల్లూరులో ఏడాది క్రితం వెంచర్‌ను స్టార్ట్ చేశామన్నారు. తమ వద్ద 25, 30, 33, 43, 50 అంకణాల ప్లాట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వెంచర్‌కి సంబంధించి మరిన్ని వివరాలకు 9849988932ను సంప్రదించాలని కోరారు. గ్రీన్ హోమ్స్ సీజీఎం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వన్ వరల్డ్‌కి వెంచర్‌లో పెట్టుబడును పెడితే మంచి లాభాలు వస్తాయని తెలిపారు. వన్ వరల్డ్ సిజిఎం మధుసూధన్ రావు మాట్లాడుతూ తమ వెంచర్‌కి సంబంధించి రేరా, నూడా అప్రూవల్ ఉన్నాయని, విశాలమైన రహదారులు, పార్కులు, డ్రైనేజీ, ఎలక్ట్రిసిటీతో పాటు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేశామన్నారు. వన్ వరల్డ్ సిజిఎం ముని కుమార్ మాట్లాడుతూ వన్ వరల్డ్‌లో విల్లాల నిర్మాణంలో ఎక్కడ నాణ్యతతో రాజీ పడకుండా మంచి మెటీరియల్‌తో నిర్మించామన్నారు. సిమెంట్ దగ్గర నుంచి గ్రానైట్ వరకు దగ్గరుండి ప్రతి ఒక్కరిని పర్యవేక్షించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ హోం వన్ వరల్డ్‌కు సంబంధించిన ప్రతినిధులు తోటరామయ్య, ప్రసాద్ రావు, రమేష్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

## కోవూరు ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**కోవూరు, జూన్ 3 ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని ప్రియదర్శిని కళాశాలలో ఎన్నికల కమిషన్ ఆదేశాల , జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ సూచన లు, మేరకు కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధల ప్రకారం ఓట్ల లెక్కింపుకు అన్ని ఏరానపట్లు పూర్తి చేయడం జరిగిందని, కౌంటింగ్ ప్రక్రియ 4వ తేది ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ హాల్‌లో 14 టేబుల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించి 324 పోలింగ్ స్టేషన్లకు గానూ 14 టేబుల్స్ 24 రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తికావడం జరుగుతుందన్నారు. మొత్తం కోవూరు నియోజకవర్గానికి సంబంధించి 2,11,976 మంది ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి కౌంటింగ్ అధికారులకు , సిబ్బందికి ఇప్పటికే రెండు దఫాలుగా శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.

## విద్యుత్ శాఖలో అలుముకున్న నిర్లక్ష్యం

### ఇలా ఉంటే ప్రమాదాలు చోటు చేసుకోవా ?



**కోవూరు, జూన్ 3 ప్రభాతవార్త :** కోవూరు విద్యుత్ శాఖ సబ్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో స్తంభాలకు ఉన్న విద్యుత్ వైర్లను పిచ్చి చెట్లు పూర్తిగా అల్లుకున్నాయి. ఫలితంగా ఆ ప్రాంతంలో విద్యుత్ వైర్లు ఉన్నాయనే విషయం కూడా అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇటువంటి విద్యుత్ వైర్లను పిచ్చి మొక్కలతో నిండిన ప్రాంతాలను పరిశీ లించిన వాటిని సకాలంలో తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత గ్రామస్తులు కోరుతున్నారు. ఈ పరిస్థితి ముంబై జాతీయ రహదారి పెన్నానది పొర్లుకట్ట సమీపంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో నెలకొంది.

## విద్యుత్‌షాక్‌తో గేదెలు మృతి



**వింజమూరు, జూన్3, ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలోని యర్రబల్లిపాళెంకు చెందిన తిరుమలశెట్టి హజరత్‌కు చెందిన రెండు గేదెలు విద్యుద్ఘాతానికి గురై సోమవారం మృతిచెందాయని తెలిపారు. పశువుల కొట్టంపై వెళుతున్న విద్యుత్ తీగలు రాత్రిసమయంలో తెగిపడడంతో అక్కడే ఉన్న గేదెలు ఆ తీగలను తగలడం వలన అవి అక్కడికక్కడే మృతిచెందినట్లు హజరత్తయ్య తెలిపారు. ఈగేదెలు తమ కుటుంబానికి జీవనాధారంగా ఉన్నాయని, అవిమృతిచెందడం వలన తమ కుటుంబ జీవనాధారం దెబ్బతినడంతోపాటు, సుమారు ఒకటిన్నర లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం తన కుటుంబ ఆర్థికపరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తక్షణ ఆర్థికసాయం అందజేయాలని ఆయన కోరారు.

## కాపుల సమస్యలు పరిష్కరించాలి



**నెల్లూరు, జిల్లా 3, ప్రభాతవార్త – వైద్యం :** గ్రేటర్ రాయలసీమ కాపు సంఘం నాయకులు, టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం కాపులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర కాపు సంఘం నాయకులు, నారాయణ విద్యాసంస్థల అధినేత, మాజీ మంత్రి పొంగూరు నారాయణను నెల్లూరు నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో కలిసిన గ్రేటర్ రాయలసీమ కాపు సంఘం నాయకులు, ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేసారు. రాష్ట్రంలో జరిగిన శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం – జనసేన – బిజెపి కూటమి అభ్యర్థుల విజయం కోసం ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి బలిజ సామాజిక వర్గం నాయకులు, కార్యకర్తలు కృషి చేసారు. అధికార పార్టీ దౌర్జన్యాలు, దాడులు, అక్రమ పోలీస్ కేసులు, చట్టవిరుద్ధంగా భూములు, ఆస్తుల స్వాధీనం తదితర అనేక సమస్యలు, ఇబ్బందులకు గడిచిన 5 సంవత్సరాల కాలంలో బలిజ సామాజిక వర్గం గురైంది. అనేక మంది బలిజ ఉద్యోగులు, వృత్తి నిపుణులు, వ్యాపారులు కూడా ఎన్నో ఇబ్బందులకు గురైయ్యారు. అయినప్పటికీ, ఆత్మవిశ్వాసం ధైర్యంతో రాష్ట్రంలో రాజకీయ మార్పు కోసం బలిజ సామాజిక వర్గం గట్టిగా నిలబడిందన్నారు. పొంగూరు నారాయణ రాజకీయంగా ముందుకు సాగేందుకు బలిజ సామాజిక వర్గం పూర్తి మద్దతు తెలుపుతోంది. గ్రేటర్ రాయలసీమలోని 6 ఉమ్మడి జిల్లాలలో ఉన్న బలిజ సామాజికవర్గం ప్రతినిధిగా మీ నాయకత్వాన్ని బలపరుస్తోంది. గత 5 ఏళ్ల కాలంలో అనేక సవాళ్లు, సమస్యలు మీరు ఎదుర్కొన్న సమయంలో బలిజ సామాజికవర్గం మద్దతుగా నిలబడింది. గ్రేటర్ రాయలసీమలో గణనీయ సంఖ్యలో జనాభా కలిగిన బలిజ సామాజిక వర్గం (ఇతర జిల్లాలలో కాపు, తెలగ పేరుతో) రాజకీయాలలో ఒక నిర్ణయాత్మక ఓటర్ల శక్తిగా ఉంటూ తెలుగుదేశం పార్టీని మొదటి నుంచి బలపరుస్తూ నమ్మకమైన ఓటు బ్యాంకుగా ఉంది. అయితే, గత కొంత కాలంగా వివిధ కారణాలతో బలిజల సామాజిక స్థితిగతులు దిగజారిపోతున్నాయి. రాజకీయ అవకాశాలకు ఈ సామాజిక వర్గం నాయకులు పూర్తిగా దూరం అవుతున్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలలో కూడా జనాభా నిష్పత్తి మేరకు వాటా అందటం లేదని తెలియజేశారు. గ్రేటర్ రాయలసీమలోని 6 ఉమ్మడి జిల్లాలలో (10 నూతన జిల్లాలు) మొత్తం జనాభా 2 కోట్ల 40 లక్షలు కాగా వారిలో బలిజ సామాజికవర్గం సుమారు 18 శాతంతో 45 లక్షల జనాభా కలిగియుంది. స్థానిక సంస్థలలో సర్పంచ్ మొదలుకొని జడ్పి మున్సిపాలిటీలు, వివిధ కార్పొరేషన్లు తదితర సంస్థలలో బలిజలకు రాజకీయ అవకాశాలు కల్పించి సామాజిక న్యాయం చేకూర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నూతన ప్రభుత్వంలో బలిజలకు న్యాయం చేకూర్చాలి అని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వములో ప్రతి జిల్లాలో బలిజ సామాజిక వర్గానికి కొన్ని నామినేటెడ్ అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థలలో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి, జడ్‌పి చైర్మన్ తదితర పోస్టులలో కనీసం 10 శాతం స్థానాలు కేటాయించాలి. గ్రేటర్ రాయలసీమలోని బలిజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి అన్నారు. గతంలో అనేక దశాబ్దాల పాటు కులధృవీకరణ పత్రాలు కలిగి బిసి రిజర్వేషన్ పొందిన గాజుల బలిజ, పెరిక బలిజ, ఈడిగ బలిజ, వాడ బలిజలకు కుల ధృవీకరణ పత్రమును తిరిగి జారీ చేసి రిజర్వేషన్ వర్తింప చేసేలా చూడాలన్నారు. వివిధ హస్టల్స్, గురుకుల ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు, స్టడీ సర్కిల్స్‌లలో బలిజ విద్యార్థిని, విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాల కోసం రుణాలు ఇవ్వాలన్నారు. కాపు భవన్‌ను (బలిజ భవన్) సత్వరం పూర్తి చేసి వాటి నిర్వహణకు కులస్థులతో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసనాల వీరబ్రహ్మం, ప్రముఖ హైకోర్టు న్యాయవాది శివప్రసాద్, వరదరాజులు, తులసిరామ్, వికే విశ్వనాథ్, ఒయం రాందాస్ పాల్గొన్నారు.

## ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణం



**కోవూరు, జూన్ 3 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శ్రీ రామభక్త బృందం వారిచే విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## అంగన్‌వాడీలకు రికార్డుల మోత



**కోవూరు, జూన్ 3 ప్రభాతవార్త :** మహిళా శిశు సంక్షేమం, పౌష్టికాహార లోపం నివారించడ ంలో అంగన్‌వాడీ కీలకం. ఈ పథకంలో వివిధ కారణాలతో లక్ష్యం సిద్ధించడంలేదు. నిర్వహించాల్సిన విధులు ఒక్కటైతే అధికారులు చేయిసున్న పనులు వేరుగా ఉంటున్నాయి. కేంద్ర ప్రభుత్వ నాలుగు దశాబ్దాల క్రితం ఈ పథకాన్ని అమలులోకి తెచ్చింది. క్షేత్రస్థాయిలో మాతాశిశు మరణాలను తగ్గించడంలో పాటూ చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూనే వారికి చదువుపై ఆసక్తి కలిగేలా చేసేందుకు ఈ కేంద్రాలు విశేషంగా కృషి చేస్తున్నాయి. మారిన పరిస్థితుల్లో కేంద్రాలు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాథకాల సర్వే విధులతో పాటు కుటుంబ ఆరోగ్యశాఖ విధులను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ప్రతి 100 మందికి ఒక కేంద్రం ఉంటే ప్రతి కేంద్రంలోని బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు కార్యక్రమంలో భోజనం, గుడ్లుతో పాటు పౌష్టికాహారం సరఫరా చేస్తున్నారు. వీరందరికి సంబంధిత పంపిణీ వివరాలను ఐసీడీఎస్ అధికారుల, ప్రభుత్వానికి నివేదించేందుకు 13 రికార్డులను రోజు రాయాలి్ స ఉంటుంది. ఈ విధానంప్రధానంగా అంతర్జాలంతో ముడిపడి ఉండటంతో కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ సంబంధిత వివరాల్ని నెట్‌లో అప్‌లోడ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే బాలింతలు, గర్భవతులు, చిన్నారులకు సంబంధించిన వివరాల్ని 13 రికార్డుల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి రోజు రాయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేంద్రానికి వచ్చే చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించే సమయం అ ంగన్‌వాడీ కార్యకర్తలకు లేకపోవడంతో ఆ విషయాన్ని ఆయాలకు వదిలివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన కార్యక్రమాల్ని చేపట్టాల్సి ఉంది. అదే విధంగా ప్రతి రోజు కేంద్రానికి వచ్చే చిన్నారులకు బరువు, ఆరోగ్య వివరాల్ని ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కార్యకర్తలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఎన్నికల సమయంలో ప్రభుత్వ పరంగా క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలుగా అంగన్‌వాడీ కార్యకర్తలు విధులు చేపట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతేకాకుండా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే, జనగణన, తదితర సర్వేలు కూడా కార్యకర్తలు నిర్వహించేలా అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. ఫలితంగా చిన్నారులకు ఆశించిన మేర విద్యాబుద్ధులు నేర్పించే అవకాశం కార్యకర్తలకు లేకుండా పోతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్‌వాడీ కార్యకర్తలు పనిఒత్తిడితో నీరుగారిపోతోన్న లక్ష్యాన్ని గుర్తించి వాస్తవంగా వారి బాధ్యతలను అంగన్‌వాడీ కేంద్రాలకే పరిమితం చేసేలా చొరవ తీసుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్తలు వాపోతున్నారు.

## కౌంటింగ్ కేంద్రానికి తరలివెళ్లిన ఏజెంట్లు

**కావలి, జూన్ 3 ప్రభాతవార్త :** మంగళవారం కౌంటింగ్ జరగనున్న నెల్లూరు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలకు కౌంటింగ్ ఏజెంట్లు సోమవారం సాయంత్రం కావలి నుండి తరలివెళ్లారు. వైసిపి, టిడిపి, స్వతంత్ర అభ్యర్థికి చెందిన ఏజెంట్లు తరలివెళ్లారు. కౌంటింగ్ కేంద్రం వద్ద దేనినైనా ఎదుర్కొనేలా ధీటైన వ్యక్తుల్ని ఏజెంట్లుగా ఎంపిక చేసి పంపినట్లు ప్రచారం సాగుతుంది. అయితే ఏజెంట్లు వ్యవహరించాల్సిన తీరుతెన్నులపై అధికారులు ముందుగా అవగాహన కల్పించారు. అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు వుంటాయని అధికారులు హెచ్చరికలు చేయడం కూడా జరిగింది.

## ఆక్రమణలతో రోడ్డుపై నిలిచిన వర్షపునీరు



**వింజమూరు, జూన్3, ప్రభాతవార్త :** వింజమూరులోని బంగ్లాసెంటర్‌నుండి చాకలికొండవైపు వెళ్ళే రహదారి సమీపంలో ఆర్‌అండ్‌బి రహదారి ఆక్రమణలతో వర్షం కురిస్తే రోడ్డుపై వర్షపునీరు నిలిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బంగ్లాసెంటర్ నుండి చాకలికొండకు వెళ్ళే ఆరంభంలో నే అంబేద్కర్ విగ్రహానికి ఎదురుగా ఆర్‌అండ్ బి స్థలంలో ఆక్రమణదారులు తమ దుకాణాలు ఎత్తుగా కట్టడంతో వర్షపు నీరు బయటకు వెళ్ళేందుకు అవకాశం లేక రోడ్డుపైనే నిలిచిపోతోంది. అటుగా వెళ్ళే వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షపునీరు వెళ్ళిపోవడంతో పెద్ద పెద్ద గోతులుగా రోడ్డు ఏర్పడుతుంది. ఈపరిస్థితి ఆర్‌అండ్‌బి విశ్రాంత భవనం ఆనుకొని ఉన్న అధికారులు ఏమాత్రం పట్టించుకొనకపోవడంతో ఈపరిస్థితికి కారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిస్థితిని పరిశీలించి వర్షపునీరు వెళ్ళేలే చర్యలు తీసుకోవాలని కోరారు.

## రైతుభరోసాకేంద్రంలో చోరీ



**వింజమూరు, జూన్3, ప్రభాతవార్త :** వింజమూరు మండలం చాకలికొండ రైతుభరోసాకేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి చోరీ చేసినట్లు అగ్రికల్చరల్ అసిస్టెంట్ ఒ. పావని తెలిపారు. చాకలికొండలోని రైతుభరోసాకేంద్రంలో విధులు నిర్వ హిస్తున్న పావని తన విధులు ముగిం చుకొని కేంద్రానికి తాళం వేసి ఇంటికి వెళ్ళిందన్నారు. ఆదివారం సెలవు ది నం కావడంతో కార్యాలయానికి రాలే దని సోమవారం చాకలికొండ గ్రామానికి చెందిన మబ్బు అశోక్ రైతుభరోసాకేంద్రం తలుపులు పగులగొట్టి ఉండడం గమనించి అగ్రికల్చరల్ అసిస్టెంట్ పావనికి సమాచారం అందించడంతో సోమవారం ఉదయం చాకలికొండకు వచ్చి చూడగా కేంద్రంలోని టివి, గ్యాస్ స్టౌవ్, కుక్కర్, పెన్‌డ్రైవ్, సీడ్‌టెస్టింగ్ కిట్, ఫ్యాన్ చోరీకి గురైనట్లు ఆమె తెలిపారు. ఈవిషయమై సంబంధిత అధికారులకు తెలిపారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ కోటిరెడ్డి సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నామని తెలిపారు.

## గ్రంధాలయంలో కోనసాగుతున్న వేసవి శిక్షణా తరగతులు



**రాపూరు, జూన్3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం గ్రంధాలయానికి వచ్చిన విద్యార్థులకు గ్రంధాలయ అధికారిణి జె.ధనమ్మ వేమన పద్యాలు,సుమతి శతకాలు,వివరించారు. గ్రంధాలయ ఉద్యమకారుడైన అయ్యంకి వెంకట రమణయ్య గారు, చిలకమర్తి లక్ష్మీనరసింహ పంతులు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, గ్రంధాలయ సహాయకుడు కె.వెంకటేశ్వర్లు, పలువురు పాఠకులు వున్నారు.

## విజ్ఞాన సముపార్జనకు గ్రంధాలయాలు దోహదం



**ఉలవపాడు, జూన్ 3, ప్రభాతవార్త :** విజ్ఞానం పెరుగుదలకు గ్రంధాలయాలు దోహదపడతాయని గ్రంధలపాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలిపారు. వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల్లో భాగంగా సోమవారం ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో పాఠశాల విద్యార్థులతో ముందుగా నీతి కథలు, విజ్ఞాన దాయకమైన పుస్తకాలు చదివించి అనంతరం నేటి సమాజంలో గ్రంధాలయాల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు మొత్తం 42 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వర రావు తెలిపారు.

## రికార్డు స్థాయిలో మద్యం కొన్న మద్యం ప్రియులు



**ఉదయగిరి, జూన్3, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరి పరిధిలోని ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద జూన్ 4న ఎన్నికల కౌటింగ్ ఉన్నందున 3వ తేదీ సాయంత్రం 6గంటల నుండి మద్యం దుకాణాలు మూసివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.రెండు రోజులపాటు మద్యం అమ్మకాలు ఉండవు కాబట్టి మూడోతేదీ మద్యం దుకాణాలు వద్ద మద్యం ప్రియులు ఉదయం నుండి బారులు తీరారు.ఎక్కువ మోతాదులో మద్యం దక్కించుకోవటానికి పోటీబడుతూ తమ స్నేహితులను సైతం మద్యం షాపుల వద్ద నిలబెట్టి వారికి కావాల్సిన మద్యాన్ని తీసుకుని వెళ్లడం జరిగింది.ఉదయం నుండి సాయంత్రం 5గంటల వరకు ఉండాల్సిన మద్యం షాపులు మధ్యాహ్నం కల్లా టార్గెట్ పూర్తియిందని మద్యం షాపును మూసివేశారు. మద్యం దొరకని కొందరు మద్యం ప్రియులు నిరాశతో అక్కడే చాలాసేపు వేచి చూసి మద్యం దొరకకపోవడంతో తిరిగి వెళ్లడం జరిగింది.మద్యాన్ని కొనుగోలు చేసే క్రమంలో చిన్నపాటి తోపులాట జరిగింది.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లు పట్టివేత

**కావలి, జూన్ 3 ప్రభాతవార్త :** ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం షాపుల నుండి మద్యం బాటిళ్లను తరలిస్తున్న వ్యక్తుల్ని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావుగౌడ్ సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించి పట్టుకున్నారు. కావలి పట్టణం నుంచి కొమ్ము చిట్టిబాబు మద్యం బాటిళ్ల తెచ్చి అధిక రేట్లకు అమ్ముతుండగా ముసునూరు ప్రాంతంలో అతనిని పట్టుకొని అతని వద్ద 50 విస్కీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. చిట్టిబాబును అరెస్ట్ చేశారు. అలాగే బట్లదిన్నె గ్రామానికి చెందిన బడుగు ప్రభాకర్ వద్ద వున్న 50 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. అతనిని అరెస్ట్ చేశారు. ఈ రెండు ప్రాంతాలలో దాదాపు వంద మద్యం బాటిళ్లు పట్టుకున్నారు.

## రగ్బీ క్రీడాకారులను అభినందించిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు, జూన్ 3, ప్రభాతవార్త – వైద్యం** 9వ ఏపీ రగ్బీ ఛాంపియన్ అండర్ 18 (బాయ్స్) విజేత అయిన నెల్లూరు జిల్లా రగ్బీ క్రీడాకారులను నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డిఏ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ప్రత్యేకంగా అభినందించారు. గత నెల 31న విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో కర్నూలు జట్టుపై నెల్లూరు జట్టు ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా సోమవారం నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న వివిఆర్ నివాసానికి వచ్చిన క్రీడాకారులను కోవూరు జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, శేఖర్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి దంపతులు అభినందించారు. అనంతరం పోటీ విశేషాలను తెలుసుకున్నారు. పతకాలు క్రీడాకారులకు అందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## పిట్టిని పరామర్శించిన పొంగూరు



**నెల్లూరు, జూన్ 3, ప్రభాతవార్త – వైద్యం** ˘గర నియోజకవర్గ పరిధిలోని 44వ డివిజన్ తెలు గుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ పిట్టి సత్య నాగేశ్వరావు తల్లి పిట్టి చిన్నమ్మ ఆదివారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నారా యణ విద్యా సంస్థల జీఎం విజయభాస్కర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, 44వ డివిజన్‌లోని పిట్టి సత్యనాగేశ్వర రావు నివాసానికి చేరుకున్నారు. చిన్నమ్మ మృతదేహా న్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పిట్టి సత్యనాగేశ్వర రావును, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని డాక్టర్ పొంగూరు నారాయణ వారికి భరోసా ఇచ్చారు.

## పొదలకూరులో 144 సెక్షన్ అమలు



**పొదలకూరు, జూన్ 3, ప్రభాతవార్త** జూన్ 4న జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పొదలకూరులో సోమవారం సాయంత్రం ఐదు గంటల నుంచి మంగళవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పొదలకూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 144 సెక్షన్‌తో పాటు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో పొదలకూరులో ఎలాంటి దుకాణాలు తెరవ కూడదని సూచించారు. అలాగే నలుగురు వ్యక్తులు రోడ్లపై నిలబడి మాట్లాడుకోవడం చేయరాదన్నారు. ఎలాంటి పని లేకుండా రోడ్లపై తిరగకూడదని తెలిపారు. అనుమానంగా సంచరించే కొత్త వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఎవరూ ఎలాంటి మారణాయుధాలు ధరించి ఉండరాదని తెలిపారు. ఎవరూ పార్టీలను ఉద్దేశించి మాట్లాడడం, ప్రజలను కోపోద్రిక్తులను చేయు విధంగా గెలుపోటముల గురించి వ్యాఖ్యాలు చేయడం మంచిది కాదన్నారు. ఎలాంటిర్యాలీలు, ఊరేగింపులు అనుమ తించబడవని తెలిపారు. వ్యతిరేక చర్యలకుపాల్పడిన వారిపై చట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.

## 117సీట్లతో రెండోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి



**కందుకూరు జూన్ 2, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి117 సీట్లతో రెండోసారి ముఖ్యమంత్రి కాబో తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఎం. మహీధర్‌రెడ్డి అన్నారు. ఇందుకు ఆ యన చేపట్టిన సంక్షేమపథకాల అమ లులో డీబీటీ (డైరక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్)పద్దతి బాగా కృషిచేసిందన్నా రు. ఈ విషయాన్ని పలు ఎక్జిట్ పోల్స్ సంస్థలు సైతం ధృవీకరించాయని తెలిపారు. ఆదివారం కందుకూరు వైసీపీ ఎమ్మెల్యే పోటీ అభ్యర్ధి బుర్రా మదుసూదన్ యాదవ్ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా ఆయన క్యాంపు కార్యాల యంలో కలిశారు. బుర్రాను ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ ఎమ్మెల్యేగా గెలవబోతున్నట్లు తెలిపారు. మే 13న జరిగిన పోలింగ్ సరళి, పోల్‌మేనేజ్‌మెంట్‌పై చర్చించారు. ఉలవ పాడు, గు డ్లూరు, కందుకూరు తదితర మండలాల్లో నెలకొన్న పోల్‌మేనేజ్‌మెంటు స్కిల్స్ తదనంతర పరిణామాలును బుర్రా మధుసూదన్‌యాదవ్ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డిలు విశ్లేషించారు. ఎక్జిట్‌పోల్ సర్వేల అంచనాలపై చర్చించారు. ఈ సందర్భంగా మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో పోటీ అభ్యర్ధులు ఎవరైనా కార్యకర్తలు 1983 నుంచి కాంగ్రెస్, వైసీపీకి తప్ప ఇతర పార్టీలకు సహకరించిన దాఖలాలు లేవన్నారు. ఒకవేళ గ్రామాల్లో స్థానిక నాయకత్వం మధ్య అభిప్రాయ బేదాలుంటే స్తబ్దతగా ఉన్నారే తప్ప ఇతర పార్టీలకు సహకరించే సంస ్కృతి లేదన్నారు. ఈ సారి ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తిరిగి పట్టం కట్టబెట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కందుకూరు ఎమ్మెల్యేగా వైసీపీ అభ్యర్ధి బుర్రా మధుసూదన్ సుమారు 2వేలకిపైగా మెజారిటీతో గెలవబోతున్నట్లు చెప్పారు. వైసీపీ నేతలు చింతా మోహన్, కుమ్మర బ్రహ్మయ్య, పబ్బిశెట్టి శివ, గుమ్మా వెంకటరావుతోపాటు పలువురు అడ్వకేట్స్ ఉన్నారు.

## పిట్టి కుటుంబాన్ని పరామర్శించిన బీద రవిచంద్ర



**నెల్లూరు, జూన్ 3, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు నగరంలో 44వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పిట్టి సత్య నాగేశ్వర రావు, ప్రముఖ వైద్యులు పిట్టి మల్లిఖార్జున రావు తల్లి పిట్టి చినమ్మ సోమవారం పరమపదించారు. నగరంలో పొగతోటలో నాగేశ్వర రావు నివాసంలో పిట్టి కుటుంబ సభ్యులను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ పరామర్శించారు.

## ఆదిశేషయ్యని నియమించిన కే. సంతోష రావు



**నెల్లూరు, జూన్ 3, ప్రభాతవార్త – వైద్యం** : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రమైన, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్‌కి నిరంతర విద్యుత్‌ను అందించేందుకు నోడల్ ఆఫీసర్‌గా చీఫ్ జనరల్ మేనేజర్ కె. ఆదిశేషయ్యని నియమించినట్లు, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు తెలిపారు. నెల్లూరు నగరానికి విచ్చేసిన చీఫ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ నిరంతర విద్యుత్‌కు అన్ని చర్యలు పూర్తి అయినట్లు తెలిపారు. అదే విధంగా కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు ఇక్కడే ఉంటానని తెలియజేశారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ వి. విజయన్ ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసి ఉన్నారని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రోత్సాహంతో కౌంటింగ్ ప్రక్రియకు చిన్న అంతరాయం కూడ కలుగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## అభ్యర్థుల గెలుపోటములపై కోట్లలో బెట్టింగ్‌లు !

### గెలుపోటములు, మెజార్టీలపై పందాలు !! ఉత్కంఠతలో బెట్టింగ్‌రాయుళ్లు !!!

**కావలి, జూన్ 3 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో వైసిపి, టిడిపి అభ్యర్థుల గెలుపోటములు, మెజార్టీలపై దాదాపు 50 కోట్ల రూపాయల పైచిలుకు బెట్టింగ్‌లు జరిగినట్లు ప్రచారం సాగుతోంది. ఎన్నికల ఫలితాలు కొన్ని గంటల్లో తేలనుండటంతో బెట్టింగ్‌రాయుళ్ళలో ఉత్కంఠతతో కూడిన భారీ టెన్షన్ నెలకొనింది. రాష్ట్రంలో మళ్లీ జగన్ సియం అవుతారని, ఈసారి టిడిపి అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారన్న దానిపై బెట్టింగ్‌లు జరిగాయి. రాష్ట్రంలో చంద్రబాబా, జగనా అనే దానిపై కొంతమంది బెట్టింగ్‌లు పెట్టారు. ఇదిఇలా వుంటే టిడిపి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డికి వచ్చే మెజార్టీపై పందాలు కాశారు. కావలి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థికి పది వేలు ఓట్లు మించి రావని కొంతమంది బెట్టింగ్‌లు పెట్టారు. నాలుగైదు వేలు ఓట్లకు మించి టిడిపి అభ్యర్థికి మెజార్టీ రాదని మరికొంతమంది బెట్టింగ్‌లు పెట్టారు. సోమవారం కావలి పట్టణంలోని పలు ప్రధాన సెంటర్లు బెట్టింగ్‌రాయుళ్ళతో కిక్కిరిసిపోయాయి. కందుకూరు, కావలి, ఉదయగిరి, నెల్లూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన బెట్టింగ్ రాయుళ్లు కావలి అభ్యర్థి గెలుపోటములపై భారీగా బెట్టింగ్‌లు పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. కావలి ప్రాంతంలో ఎక్కడెక్కడ బెట్టింగ్‌లు జరుగుతున్నాయన్న సమాచారం పోలీసులకు తెలియకుండాపోలేదన్న ప్రచారం కూడా సాగుతోంది. పట్టణంలో కొంతమంది వైసిపి నేతలు కమీషన్ల కోసం భారీగా బెట్టింగ్‌లను ప్రోత్సహిస్తూ వారి పబ్బంగడుపుకుంటున్నారని ప్రచారం కూడా లేకపోలేదు. ఆదివారం రాత్రి టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డికి 10 వేలకు మించి ఓట్లు రావని కోటి రూపాయలు బెట్టింగ్ జరిగిన విషయం దుమారమైంది. కొన్ని చోట్ల ఒకటికి ఒకటిన్నర రెట్లు ఇచ్చేటట్లు కూడా టిడిపి నేతలు బెట్టింగ్‌లు పెట్టారు. కావలిలో ఈసారి బెట్టింగ్‌ల గోల ఎక్కువైంది. మరి కొంతమంది బెట్టింగ్‌రాయుళ్లు ఒక పందెంలో ఓడినా మరొక పందెంలో గెలుపొంది డబ్బులు సరిచేసుకోవచ్చన్న రీతిలో పందాలు కట్టడం కూడా జరిగింది. బెట్టింగ్‌రాయుళ్ళలో క్షణం, క్షణం ఉత్కంఠత నెలకొనింది. కొన్ని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వైసిపికి, మరికొన్ని ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని ప్రచారాలు చేయడంతో ఎవరి ఎగ్జిట్ పోల్స్ నమ్మాలో తెలియక తికమకపడుతున్నారు. కావలి నియోజకవర్గంలో ఏ అభ్యర్థి గెలుస్తారో అన్న విషయం మంగళవారం ఒంటి గంట కల్లా తేలనుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. పోటీలో నిలబడ్డ అభ్యర్థులు మాత్రం తామే గెలుస్తామంటూ ధీమాలో వున్నారు.

## పరిధి దాటితే కఠిన చర్యలు తప్పవు సిఐ వి.గిరిబాబు



**ఉదయగిరి, జూన్ 3, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి సర్కిల్ పరిధిలో ఇన్స్పెక్టర్ వేల్పుల గిరిబాబు ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడా రు. ఈసంద ˘ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి సర్కిల్ పరిధిలోని సీతారాం పురం, వరికుంటపాడు, దుత్తలూరు, ఉదయగిరి మండలాల్లో జూన్ 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ జరిగిన తరువాత ఏ పార్టీకి చెందిన వారు కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించిన శాంతి భద్రతలకు విఘాతం కల్పించకూడదని అలాంటి వారిపై జిల్లా ఎస్పీ, డిఎస్పీ ఆదేశాల మేరకు చట్టపరమైన కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. జూన్ 6వ తేదీ వరకు 144సెక్షన్ 30యాక్ట్ ఎన్నికల కోడ్ ఉన్నందున పార్టీ నాయకులు అందరూ సహకరించాలని ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయకూడదని అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని కఠినంగా తెలిపారు. సర్కిల్ పరిధిలోని అన్ని మండలాల్లో పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశామని పార్టీల ఆఫీసుల వద్ద మెయిన్ సెంటర్లో సిసి కెమెరాలు అమర్చి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నామని తెలిపారు. ప్రతిచోట ప్రత్యేక దళాలతో పోలీస్ పహారి నిర్వహిస్తున్నామని విజయోత్స వ ర్యాలీలకు, బాణాసంచాలకు, డీజేలకు అనుమతి లేదని, ప్రతి ఒక్కరూ సహకరించి ప్రశాంతంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్షన్..టెన్షన్..టెన్షన్..?!

### కొద్ది గంటలలో తేలనున్న ఫలితాలు
### కందుకూరు బరిలో నువ్వా నేనా అనేలా తలపడిన అభ్యర్థులు





కందుకూరు, జూన్ 3, ప్రభాతవార్త ః కొద్ది గంటలలో కౌంటింగ్ మొదలు కానున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలలో ఎడతెగని ఉత్కంఠ నెలకొంది. ఎక్కడ చూసినా గెలుపు ఓటములపై చర్చతో పాటు ఆయా పార్టీల కార్యకర్తలలో టెన్షన్ మొదలయింది. ఇక నేతలలో కూడా అదే పరిస్థితి నెలకొంది. వైసిపి తరపున బుర్రా మధుసూదన్ యాదవ్ బరిలోఉండగా ఉమ్మడి కూటమి అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావు టిడిపి తరపున బరిలో ఉన్నారు. పోటీ ప్రధానంగా ఈ రెండు పార్టీల మధ్యనే కావడంతో అందరి దృష్టి ఆ రెండు పార్టీలపై ఉంది. బెట్టింగ్‌లు కూడా జోరుగా ఇరుపార్టీలపైనే సాగాయి. ఇప్పటికే కందుకూరు నియోజక వర్గంలోని 5 మండలాలలో కోట్లాది రూపాయలు బెట్టింగ్ జరిగినట్లు సమాచారం. గెలుపు ఎవరినో ఒకరినే వరిస్తుందనే నిజం అందరికీ తెలిసినా ఎవరికివారు తమకే విజయం దక్కుతుందనే నమ్మకంతో అప్పులు చేసి మరీ బెట్టింగ్‌లు వేశారు. ఎవరు గెలిచినా 5వేల లోపు అదిక్యంతో గెలుస్తారనే బావనలోఇరుపార్టీలకు చెందిన కార్యకర్తల మధ్య విశ్లేషణలు సాగుతున్నాయి. ఎవరికి వారు తమదే గెలుపు అనే ధీమాగా ఉన్నారు. మరి కొద్ది గంటలలో కౌంటింగ్ ప్రక్రియ మొదలై పలితాలు ఎవరికి అనుకూలంగా ఉంటాయో అనే ఉత్కంట, టెన్షన్ ఇరుపార్టీలలలో నెలకొంది.

**కూటమి గెలుపు కోసం 101 కొబ్బరికాయలు**

**కొట్టిన తెలుగుయువత** ఇంటూరి నాగేశ్వరరావు తో పాటు కూటమి గెలుపు తో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెం గ్రామ తెలుగు యువత గ్రామంలోని శివాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టారు.

## శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు



**సీతారామపురం జూన్ 3 ప్రభాతవార్త** ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మండలంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పత్తిపాటి అనూషా తెలిపారు. సోమవారం సీతారామపురం లోని అన్ని దుకాణాల యజమానులకు ఆమె పలుసూచనలు చేశారు. ఎన్నికల కౌటింగ్ సందర్భంగా ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు పోలీసుల ఉన్నతాధికారుల సూచనల ప్రకారం మండలంలో 144 సెక్షన్ ,30 పోలీస్ యాక్ట్‌లు అమలులో ఉన్నాయని వాటి ప్రకారం ప్రజలు గుంపులుగుంపులుగా ఉండకుండా ర్యాలీలుసంబరాలు వంటివి జరగకుండా ఎన్నికల కౌటింగ్ ప్రక్రియను సాదరణంగా తీసుకొని ఎన్నికల ఫలితాలను సమన్వయంగా స్వీకరించాలని అన్నారు. 30 పోలీస్ యాక్ట్ ప్రకారం బాణా సంచి పేల్చడం, ప్రజలు సమావేశాలు, సంబరాలు వంటివి నిర్వహించరాదని హెచ్చరించారు. బాణా సంచి దుకాణదారులు, పెట్రోల్ బంకు యజమానులకు నోటీసులు అంటించామని, ఇతర షాపుల యజమానులతో మాట్లాడి కౌటింగ్‌రోజున షాపులు మూసి వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎమర్జన్సీ దుఖాణాలు మాత్రమే అందుబాటులో వుంటాయని అన్నారు. సీతారామపురం, బసినేని పల్లి, సింగారెడ్డిపల్లి గ్రామాలలో పోలీస్ పికెట్లను మండలం మొత్తం 2 మొబైల్ పార్టీలు తిరుగుతాయని సుమారు 18 మంది అదనపు పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు నియమించారని అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఏ పార్టీ వారు గెలిచినా సంబరాలు చేసుకోవడానికి అనుమతులు లేవని అన్నారు. అన్ని రాజకీయ పార్టీనాయకులకు, కార్యకర్తలు ఇతర ప్రజలు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు నిబంనలు పాటిస్తు సహకరించాలని కోరారు.

## ఎన్డీఏ కూటమి గెలుస్తుంది



గుడ్లూరు, జూన్3, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత నెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నేడు ఫలితాలు రానున్నది అందరికి తెలిసిందే. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ నిర్ణయాన్ని ఓటు రూపంలో బ్యాలెట్‌లలో నిక్షిప్తమై ఉన్నాయి. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, రాజధాని పోలవరం రహదారి మరమ్మత్తులు ఇలా పలు అంశాలను దృష్టిలో ఉంచుకుని ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని ఓటు వేశారని పలు ప్రముఖ సర్వే సంస్థలు కూడా వెల్లడించాయి. ఆ దిశగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి గెలుపు తధ్యమని కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ల భాస్కరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కందుకూరు నియోజకవర్గంలో జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు మంచి సమన్వయంతో చేసిన కృషి వల్ల కందుకూరు శాసనసభ నెల్లూరు పార్లమెంటు పరిధిలో టీడీపీ గెలుపు ఖాయం అని భాస్కరరావు జోష్యం చెప్పారు. ఏదీ ఏమైన రేపు జరగబోయే కౌంటింగ్ కేంద్రాల్లో కౌంటింగ్ ఏజెంట్లు ప్రశాంత వాతావరణంలో సహకరించుకోవాలని ఆకాంక్షించారు. అలాగే గెలుపు, ఓటమి, పాజిటివ్ ధోరణిలో ఉండాలని అన్నారు. గెలిచిన వారి ఆనందం మరెవరికి అసౌకర్యం కలగకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త తీసుకోవాలని చెప్పారు.

## హనుమజ్జయంతి వేడుకలు



అల్లూరు, జూన్ 3 ప్రభాతవార్త హనుమజ్జయంతి వేడుకలను అల్లూరు మండలంలో ఆంజనేయస్వామి దేవస్థానాల వద్ద భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అల్లూరుపేట మారుతి ఆశ్రమంలో వెలసివున్న శ్రీ ప్రసన్న సుందర ఆంజనేయస్వామి వారికి హనుమజ్జయంతి వేడుకలలో భాగంగా సోమవారం చివరి రోజున ఉదయం ప్రత్యేక అభిషేకాలు, పూజలను ఆలయ ప్రధాన అర్చకులు కితాంబి సంపత్‌స్వామి శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నశాంతి కార్యక్రమాన్ని కర్నూల్ వాస్తవ్యులు బండి శ్రీనివాసులరెడ్డి దంపతులు నిర్వహించారు. సాయంత్రం అన్నశాంతి కార్యక్రమాన్ని దేవిరెడ్డి దశరధరామిరెడ్డి దంపతులు నిర్వహించారు. రాత్రి ఆంజనేయస్వామి వారు విశేష పూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, బాణాసంచా శబ్దాల మధ్య ఊరేగింపు అల్లూరుపేటలో పురవీధులలో దర్శనమివ్వగా భక్తులు నైవేద్యాలు సమర్పించారు. ఎన్నో సంవత్సరాల నుండి మారుతి ఆశ్రమంలో హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించడం ఆనవాయితి.

## నేటి కౌంటింగ్‌పై టెన్సన్‌తో ఎదురు చూస్తున్న పార్టీల నేతలు

### ..గెలుపు,ఓటములపై పెద్ద ఎత్తున బెట్టింగ్‌లు

**రాపూరు, జూన్3ప్రభాతవార్త** నేడు జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌పై మండలంలోని అధికార వైసిపి, తెలుగుదేశం పార్టీ నాయకులుటెన్సన్‌తో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే గెలుపు ఓటములపై పెద్ద ఎత్తున గతంలో ఎన్నడూ లేని విధంగా బెట్టింగులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది. నియోజకర్గంలో ఏ పార్టీ గెలుపొందుతుంది. మండలంలో ఏ పార్టీకి మేజారిటీ వస్తుంది, ఏ పంచాయితీలో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు మేజారిటీ వస్తుంది అన్నదానిపై జోరుగా పందెలు కాస్తున్నారు. కూటమి పార్టీకి చెందిన నేతలు ఒక అడుగు ముందుకు వేసి బెట్టింగ్‌లలోలక్షకు ఒకటిన్నర లక్ష ఇస్తామని బెట్టింగ్‌లు కాస్తున్నారు. మండలంలో జరుగుతున్న బెట్టింగులు చూస్తున్న ప్రజలుగతంలో ఎన్నడూ లేని విధంగా లక్షల రూపాయిల బెట్టింగ్‌ను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## మండలంలో 144వ సేక్షన్ అమలు ఎస్ఐ మాల్యాద్రీ



రాపూరు, జూన్3ప్రభాతవార్త సార్వత్రిక ఎన్నకల కౌంటింగ్ దృశ్యా రాపూరు మండలంలో 144వ సెక్షన్ అమలులో వున్నట్లు రాపూరుసిఐ యం. సుబ్రమణ్యం, ఎస్ఐ మాల్యాద్రీలు తెలిపారు. దీంతో పట్టణంలో ఎక్కడ కూడా నలుగురుకు మించి వుండరాదన్నారు. దీంతో పాటు ఎవరూ మరణాయుధాలు ధరించి వుండరాదని, గెలుపు ఓటములపై రెచ్చగోట్టే వ్యాఖ్యలు చేయడం, ఎదుటివారిని కవ్వించి మాట్లాడుటం వంటివి చేయరాదన్నారు. ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు, టపాసులు కాల్చడం వంటి కార్యక్రమాలు అనుమతి లేదని తెలిపారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు. లేని పక్షంలో కేసులు నమొదు చేస్తామని హెచ్చరించారు.

## బుచ్చిలో 144 సెక్షన్ ,30 పోలీస్ యాక్ట్ అమలు



**బుచ్చి జూన్ 3 ప్రభాతవార్త** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సంద ర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముంద ˘స్తు చర్యలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 144 సెక్షన్, యాక్ట్ 30 అమలులో ఉన్నట్లు సిఐ హైమారావు తెలిపారు. బహి రంగ ప్రదేశాలలో ప్రజలు గుమిగూడి ఉండరాదని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలన్ని పోలీస్ నిఘాలో ఉన్నాయని అన్నారు. జూన్ 3 వ తేది రాత్రి నుండి 4 తేది రాత్రి వరకు రెస్టారెంట్లు, హోటల్స్ ,లాడ్జిలు అన్ని మూసివేయాలని చెప్పారు. ఎక్కడ బహిరంగ భోజ నాలు ,సంబరాలు చేయరాదు. లాడ్జిలలో కళ్యాణ మండపాల్లో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉండరాదు. జూన్ 6 వ తేది వరకు ఎటువంటి విజయోత్స వాలు, సంబరాలు చేయుటకు అనుమతి లేదని అన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం కానీ సోషల్ మీడియాలో సందేశాలు పంపడం బాణా సంచిని కాల్చడం చేయరాదని హెచ్చ రించారు. ఎవరైనా పోలీస్ ఆదేశాలు పాటించకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని రౌడీషిట్స్ ఓపన్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## రావణాసేవ ఉత్సవంలో కామాక్షితాయి



బుచ్చి జూన్ 3 ప్రభాతవార్త పవిత్ర పు ణ్యక్షేత్రమైన జొన్న వాడ లోని శ్రీమల్లికా ర్జునస్వామి కామాక్షి తాయి బ్రహ్మో త్స వాలలో భాగంగా సోమవారం రావణాసేవ ఉత్స వంలో శ్రీమల్లికార్జునస్వామి ,కామాక్షితాయి అమ్మవారురావణసేవ ఉత్స వంలో భక్తులకు దర్శనమిచ్చారు. పరమేశ్వరుడికి అత్యంత ప్రియ భక్తులు రావణాసురుడు. అటువంటి రావ ణాసేవ ఉత్స వంలో ఆదిదంపతులు గ్రామోత్స వంలో భక్తులకు దర్శనమి వ్వ డంతో భక్తులు స్వామి అమ్మ వార్లను చూసి పరవశిం చారు .ఈ కార్యక్రమానికి ఉభయ కరత్తులుగా దామరమడుగుకు చెందిన పలగాని సంజీవ్‌కుమార్‌రెడ్డి, పలగాని వైభ వ్‌రెడ్డి వ్యవహారించారు. తిరుచా ఉ త్సవ ఉభయకర్తలుగా చెవిరెడ్డి సురేంద్రరెడ్డి, శైలజారెడ్డి హైదరాబాద్ వారు వ్యవహారించారు.